క్లుప్తంగా

వైభవంగా గంగచాటు



గుండుబావి నుంచి అమ్మవారి గెరిగెను గంగమ్మ ఆలయానికి తీసుకొస్తున్న దృశ్యం

పలమనేరు: పట్టణంలో తిరుపతి గంగమ్మ జాతరలో భాగంగా గంగచాటు కార్యక్రమం సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకూ నిర్వహించారు. స్థానిక గుండుబావి వద్ద గంగరాయికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి గెరిగె కుండను బజారువీధి మీదుగా గంగమ్మ ఆలయానికి మేళతాళాలు, మంగళవాయిద్యాలతో తీసుకొచ్చి ప్రతిష్ఠించారు. అనంతరం గంగమ్మ ఆలయం వద్ద అభిషేకం చేశారు. పట్టణంలోని వీధుల్లో బలిహరణం చేస్తూ జాతర చాటింపు వేశారు. భారీగా భక్తులు పాల్గొన్నారు. తొలుత ఆలయం వద్ద శాలివాహన, కుమ్మర సంఘ ఆధ్వర్యంలో అమ్మవారికి సారెను పెట్టి పూజలను చేసి అన్నదానం చేశారు. జాతర నిర్వాహకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

గాలీవాన బీభత్సం

- దెబ్బతిన్న మామిడి పంట

పెద్దపంజాణి: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులు, పెనుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. రోడ్లంతా జలమయమయ్యాయి. అకాల వర్షం వేసవి తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించినా మామిడి రైతులకు మాత్రం తీవ్ర నష్టం మిగిల్చింది. పెనుగాలులకు కాయలు రాలాయి. అందులోనూ ఈ ఏడాది దిగుబడి అంతంత మాత్రమే వచ్చింది. ఈ తరుణంలో గాలీవాన మూలాన మండలంలో దాదాపు 50 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.

పలమనేరులో..



పలమనేరు: సోమవారం సాయంత్రం నుంచి రాత్రి పదిగంటల వరకూ కురిసిన వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో మామిడి పంట నేలరాలింది. ముసలిమొడుగులో కోతకొచ్చిన వరిపంట నేలకొరిగింది. పెనుగాలులకు ముసలిమొడుగు, సాకేవూరు, చెత్తపెంట, కాలువపల్లెలో భారీ వృక్షాలు నేలకూలాయి. అక్కడక్కడా విద్యుత్‌తీగలు తెగిపడడంతో కరెంటు సరఫరాకు అంతరాయం కలిగింది.

పతుల కోసం సతుల ప్రచారం



పెద్దపంజాణి: ఎన్నికల ప్రచారంలో ఎంపీ రెడ్డెప్ప సతీమణి రెడ్డెమ్మ, ఎంపీపీ రెడ్డెప్ప



కుప్పం రూరల్ : కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థిస్తున్న దుర్గా పద్మిని

- ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని రెడ్డెమ్మ
- సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని అభ్యర్థన

పెద్దపంజాణి: గడచిన ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నుంచి పొందిన సంక్షేమ ఫలాలను, ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని చూసి జగనన్న ప్రభుత్వానికి మరొకసారి పట్టం కట్టాలని చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప సతీమణి రెడ్డెమ్మ ఓటర్లకు విజ్ఞాప్తి చేశారు. మంగళవారం మండలంలోని గంకొండలో ఎంపీపీ రెడ్డెప్ప, స్థానిక నాయకులతో కలసి ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. తన భర్తను మరోసారి ఎంపీగా గెలిపించాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి రెడ్డెప్పతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడను గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వ పాలనలో ఏం చేశారు? ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలనలో ఎంతగా అభివృద్ధి చేశారో బేరీజు వేసుకుని వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సలహాదారుడు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ అరుణ, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, జిల్లా కార్యదర్శులు మాకయ్య, సుహేబ్, నాయకులు మునిరాజ, పద్మనాభజెట్టి, హేమచంద్ర పాల్గొన్నారు.

భరత్‌కు ఒక్క అవకాశం ఇవ్వరూ!

కుప్పం రూరల్: కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా భరత్‌కు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ బిడ్డగా మీకు మేలు చేస్తాడని ఆయన సతీమణి దుర్గా పద్మిని ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం సింగాపురం చుట్టు పక్కల గ్రామాల్లో స్థానిక మహిళలతో కలిసి ఆమె ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. యువకుడు, చదువరి, మంచివాడు, స్థానికంగానే నివాసం ఉంటున్న భరత్‌ను గెలిపిస్తే మరింత మేలు చేస్తాడని చెప్పారు. ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వనిత, కుట్టి, మల్లప్ప, పళణి, శీను, ఇలంగోవన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వి.కోట మండలంలో పావనీగౌడ..



వి.కోట: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడను మరోసారి ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ మంగళవారం ఆయన సతీమణి పావనీగౌడ జోరుగా ప్రచారం చేశారు. మండలంలోని తోటకనుమ పంచాయతీలో జోరుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వెంకటేగౌడను, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను మరోసారి ఆదరించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ పీఎస్ లక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. నాయకులు హరి, లోకేష్, షాలిని, పిఎస్ హరి, కుమార్ రాజా, పూలనాగ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపే లక్ష్యం : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: మీ సంతోషం కోసం నేను సిద్ధం.. మీ కోసం నిలబడే నా కోసం మీరు సిద్ధంగా ఉన్నారా..? అని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మంగళవారం అన్ని పంచాయతీల యువత, నాయకులు, కార్యకర్తలకు వి.కోటలో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో ప్రజలందరిలో ఒకడిగా మమేకయ్యానని, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా అభివృద్ధి చేసి చూపించినట్లు పలు అంశాలను వివరించారు. కేవలం 58 నెలల వైఎస్సార్‌సీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామాల స్వరూపమే మారిందని స్పష్టం చేశారు. 13 తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత మీదేనన్నారు.



హాజరైన వైఎస్సార్ సీపీ అభిమానులు

బాబు మాయమాటలు నమ్మొద్దు: జెడ్పీ చైర్మన్



చంద్రబాబు చెప్పే మాయమాటలను నమ్మి మోసపోరాదని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కమిటీలతో రాష్ట్రాన్నే దోచేశారనేది ఎవరూ మరచిపోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించి అధికారంలోకి పార్టీ రావడమే లక్ష్యంగా ముందుకుపోవాలని కోరారు. సమావేశంలో, ఎంపీపీ యువరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గౌస్, మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ తమీమ్, లక్ష్మన్ రెడ్డి, నాయకులు ధవనంభక్త, కిషోర్‌రెడ్డి, చంద్రారెడ్డి, అబ్బూఖాన్, శ్రీరాములురెడ్డి, బాలాజీ, ఆంజనేయులు, బాబు, భూపతి, సర్పంచులు శీనప్ప, దామోదరం, బిల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం సుభిక్షం



సింగారపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప

కుప్పం రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వైఎస్సార్ సీపీ చిత్తూరు ఎంపీ అభ్యర్థి ఎన్.రెడ్డెప్ప అన్నారు. మంగళవారం మండలంలోని సింగారపురం, మోట్లచేను పంచాయతీ వాలూరు గ్రామాల్లో ఇంటింటా ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. తనతో పాటు కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌కు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు, నాయకులు మాత్రమే బాగుపడ్డారని, వైఎస్సార్ సీపీ పాలనలో బడుగులు, పేదల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తూ పారదర్శకతను చాటిన ఏకైక సీఎం జగన్ అని, ఈ ప్రభుత్వం కొనసాగితేనే సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకెళ్తాయన్నారు.



వాలూరులో ప్రచారం చేస్తున్న స్థానికులు

జాతర చాటింపు

కుప్పం: స్థానిక శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయ జాతర చాటింపు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అమ్మవారికి భక్తులు అంబలి నైవేద్యంగా సమర్పించారు. రాత్రి పట్టణ సరిహద్దుల్లో గంగ రాళ్లకు పూజలు చేసి జాతర చాటింపు వేశారు. 15 రోజులు జాతర నిర్వహిస్తారు. 22, 23వ తేదీల్లో అమ్మవారి శిరస్సు ఊరేగింపు, విశ్వరూప దర్శనంతో జాతర పరిసమాప్తమవుతుంది.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



కుప్పం రూరల్: కుప్పం కేసీ ఆస్పత్రి ఆంధ్ర సరిహద్దుల్లోని తిమ్మంపేటలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని ఆ ఆస్పత్రి ఎండీ మంజునాథ్ తెలిపారు. పెద్ద సంఖ్యలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. శిబిరంలో వైద్యులు బాలాజీ, శిల్ప, భవ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపు కోసం..



కంచిబందార్లపల్లెలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ



పెద్దపంజాణిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ

గుడుపల్లె: మండలంలోని కంచిబందార్లపల్లె, చిన్నబందార్లపల్లెలో ఎంపీపీ వరలక్ష్మమ్మ ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. 13వ తేదీ జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్‌జే భరత్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామక్రిష్ణ, సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు రామచంద్రప్ప పాల్గొన్నారు.

పెద్దపంజాణి మండలంలో..

పెద్దపంజాణి: మండలంలోని దాసనంపల్లె, గుడిపల్లె, బాలేపల్లె, చీకల దిన్నేపల్లె, శెట్టివారిపల్లెలో పార్టీ శ్రేణులతో కలసి ఎంపీపీ రెడ్డెప్ప ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాలలో స్థానిక నాయకులు ప్రచారం చేశారు. ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కరపత్ర ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ ఆంజమ్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సలహాదారు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, జిల్లా కార్యదర్శులు సుహేబ్, మాకయ్య, సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ సరస్వతి, నాయకులు మునిరాజు, గుర్నాథరెడ్డి, పద్మనాభజెట్టి, హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు.



వి కోట : ప్రచారంలో లక్ష్మి, నాగరాజు


గంగవరం మండలంలో..

గంగవరం: మండలంలోని అన్ని పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మంగళవారం జోరుగా ప్రచారం చేశారు. పార్టీ మండల పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పార్వతి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, పంచాయతీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలమనేరు.. అభివృద్ధి జోరు

మిల్క్.. సిల్క్.. టమాటకు ప్రసిద్ధి

- రాష్ట్రంలోనే మల్బరీ సాగులో పలమనేరు రెండోస్థానం
- పాడి పరిశ్రమ అభివృద్ధితో మిల్క్ సిటీగా పేరు
- వైఎస్సార్‌సీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగు
- నాడు పల్లవులు పాలించిన పల్లవన్‌ఏరే ఇప్పటి పలమనేరు
- పట్టణంలో మహాత్మాగాంధీ సందర్శించిన మర్రిచెట్టు
- బ్రిటీషర్లకు వేసవి విడిదిగా నాటి పలమనేరు



పలమనేరు పట్టణం ఏరియల్ వ్యూ



రైతుల అండగా పాడి పరిశ్రమ

పలమనేరు: గతంలో ఈ ప్రాంతాన్ని పల్లవులు పాలించారు. పల్లవులు నిర్మించిన చెరువు ఉన్న ప్రాంతాన్నే పల్లవన్ ఏరిగా పెట్టారు. తమిళంలో ఏరి– అంటే చెరువు అని అర్థం. పల్లవుల చెరువుగా దీనిపేరు కాలక్రమేణా పలనేరి, పలమనేరుగా మారింది. పలమనేరు వాతావరణం చల్లగా ఉండడంతో నాటి బ్రిటీష్ అధికారులు దీనిని వేసవి విడిదిగా వాడుకున్నారు. అంతేకాకుండా బ్రిటీషర్లు నిర్మించిన ఎన్నో భవనాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఇక్కడి ప్రజలకు వ్యవసాయం జీవనాధారం. పట్టు పురుగుల పెంపకంలో పలమనేరు రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉంది. ఇక్కడ లక్షకు పైగా పాడి ఆవులున్నాయి. పడమటి మండలాల్లో ఎక్కువగా పూలు, టమాటాతోపాటు ఇతర కూరగాయల సాగు ఎక్కువగా ఉంది. అందుకే పలమనేరును మిల్క్ సిటీ, సిల్క్‌టౌన్, స్మెల్‌టౌన్‌గా పిలుస్తారు. ఇక కౌండిన్య అభయారణ్యంలో ఏనుగులున్నాయి.

నియోజకవర్గ స్వరూపం

చిత్తూరు జిల్లాలోనే రాజకీయంగా పలమనేరు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. 1952లో ఈ నియోజకవర్గంగా ఏర్పాటైంది. మూడు రాష్ట్రాల ప్రజల సమ్మేళనంగా, మూడు భాషలకు నిలయంగా ఈ ప్రాంతం ఉంది. పూర్వపు పలమనేరు తాలూకాను 1911లో మదరాసు రాష్ట్రంలోని నార్త్ ఆర్కాడ్ నుంచి విడదీసి చిత్తూరు జిల్లాలో కలిపారు. 1950లో మైసూరు రాష్ట్రం నుంచి 8 గ్రామాలను, చిత్తూరు తాలూకా నుంచి 195 గ్రామాలను, బంగారుపాళ్యం సబ్ తాలూకాగా ఏర్పాటు చేసి ఈ నియోజకవర్గంలో కలిపారు. 1952లో మొట్టమొదటిసారి పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గంగా రూపాంతరం చెందింది. 2009 అసెంబ్లీ స్థానాల పునర్విభజనలో బంగారుపాళ్యం మండలాన్ని పూతలపట్టు నియోజకవర్గంలో కలిపి, కుప్పం నియోజకవర్గంలోని వి.కోట మండలంలోని కొన్ని గ్రామాలను విడదీసి వి.కోట మండలాన్ని, పుంగనూరు నియోజకవర్గంలోని పెద్దపంజాణి మండలాన్ని ఇందులో కలిపారు.

- డ్వాక్రా గ్రూపులు: 11వేలు
- అంగన్‌వాడీ కేంద్రాలు: 332
- సచివాలయాలు: 92
- ప్రభుత్వ ఉద్యోగులసంఖ్య: 4200 (సచివాలయాల ఉద్యోగులతో కలిపి)
- రైతుభరోసా కేంద్రాలు: 88
- వైఎస్సార్‌హెల్త్ క్లినిక్‌లు: 57
- డిజిటల్ లైబ్రరీలు: 28
- ప్రభుత్వ పాఠశాలలు: 450, కళాశాలలు 10
- ప్రైవేటు పాఠశాలలు: 20, కళాశాలలు 8
- ప్రభుత్వాసుపత్రులు: 8, ఏరియాఆస్పత్రి 1

పేదల ఊటీ

సముద్ర మట్టానికి 2247 అడుగుల ఎత్తులో పలమనేరు ఉండడంతో వాతావరణం చల్లగా ఉండటం మూలాన పేదల ఊటీగా పేరు తెచ్చుకుంది. ఈ నియోజకవర్గం అటు తమిళనాడు, ఇటు కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దుగా ఉంది. 1932లోనే అమెరికన్ ఆర్కాడ్ మిషన్ ఇక్కడ బ్రిటీష్ అతిథి గృహాన్ని నిర్మించింది. ఈ ప్రాంతం ఆంగ్లేయులకు వేసవి విడిదిగా ఉండేది. బ్రిటీషర్లు నిర్మించిన పలు భవనాలు ఇప్పటికీ ఇక్కడ ఉన్నాయి. ఇక్కడి ప్రజలు తెలుగు, తమిళం, కన్నడ భాషలను మాట్లాడుతుండడంతో మూడు రాష్ట్రాల సంస్కృతుల సమాహారంగా విరాజిల్లుతోంది. నియోజకవర్గంలోని కౌండిన్య అభయారణ్యం ఏనుగులు, నెమళ్లు, దుప్పులకు నిలయంగా ఉంది. పలమనేరు సమీపంలో ప్రవహించే కౌండిన్య నది బైరెడ్డిపల్లె మండలంలోని కైగల్ జలపాతం చూడదగ్గ ప్రదేశాలు. 80 శాతం మంది ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం. ఇక్కడ పాలు, పట్టు, పూలు, టమాటతో పాటు కూరగాయల పంటలు అధికంగా పండిస్తారు. ముఖ్యమైన ఆధారం పాడి, పట్టు పరిశ్రమగా ఉంది.

మొత్తం జనాభా:	3,32,245 (2011 జనాభా లెక్కల మేరకు)
ప్రస్తుత జనాభా:	3.40 లక్షల దాకా
మొత్తం ఓటర్లు:	2,66,935 లక్షలు
పురుషులు:	1,32,066
మహిళలు:	1,34,868
ఇతరులు:	1
మొత్తం పోలింగ్ కేంద్రాలు:	287
మొత్తం పంచాయతీలు:	90, ఎంపీటీసీ స్థానాలు 87

పలమనేరు మున్సిపాలిటీగా 2004లో రూపాంతరం చెందింది


(2005 ఎన్నికల్లో నాగమణి కపర్ది(కాంగ్రెస్), 2014లో శారద(వైఎస్సార్‌సీపీ), 2021లో పవిత్ర, 2023లో చాముండేశ్వరి(వైఎస్సార్ సీపీ)లు చైర్‌పర్సన్లుగా ఉన్నారు.

నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి వెచ్చించిన నిధుల వివరాలు

- నాలుగున్నరేళ్లలో అభివృద్ధి, సంక్షేమానికి మొత్తం రూ.2,635కోట్లు
- 25 రకాల సంక్షేమ పథకాలకు డీబీటీ ద్వారా లబ్ధిదారులకు రూ.1,615కోట్లు
- నాన్‌డీబీటీ ద్వారా 1.93లక్షల మందికి రూ.595 కోట్లు
- సీడీఎంఎఫ్, జీజీఎంపీ, జేజేఎం, జెడ్పీపీపీ, ఎఫ్ఎఫ్‌సీ నిధులతో అభివృద్ధి పనులకు చేసిన ఖర్చు రూ.30.35 కోట్లు
- మొత్తం 92 గ్రామ సచివాలయాలకు రూ.34.95కోట్లు
- 88 రైతుభరోసా కేంద్రాలకు రూ.19.18 కోట్లు
- 57వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు రూ.10కోట్లు
- 12 పాలసేకరణ కేంద్రాలకు రూ.4.48కోట్లు
- 28 డిజిటల్ లైబ్రరీలకు రూ.4.48 కోట్లు
- నియోజకవర్గంలో 36కి.మీ మేర 968 రోడ్డు పనులకు రూ.44.77 కోట్లు
- పీఎంజీఎస్‌వై, ఈఏపీ నిధులతో 54 బీటీ, సీసీ రోడ్లకు రూ.77.56కోట్లు
- పట్టణంలోని ఏరియా ఆస్పత్రి కోసం రూ.17కోట్లు
- బైరెడ్డిపల్లెలో 24గంటల ఆస్పత్రి నిర్మాణానికి రూ.1.50 కోట్లు.
- నియోజకవర్గంలో పీహెచ్‌సీల అభివృద్ధికి రూ.1.93కోట్లు
- జగనన్న పక్కా గృహాలు 13,307
- పొజిషన్ సర్టిఫికెట్లు(అనుభవ ధ్రువపత్రాలు) 12,723మందికి
- నియోజకవర్గంలో నాడు–నేడు ఫేజ్–1లో 113 బడులకు రూ.27.31కోట్లు
- ఫేజ్–2లో 291 బడులకు రూ.118.06కోట్లు

నియోజకవర్గ ప్రత్యేకతలు

ఈ నియోజకవర్గంలో టమాట, పట్టు, చింత పండు, పాలకు ప్రసిద్ధి చెందింది. జిల్లాలోనే టమాట, పట్టు సాగులో పలమనేరు ద్వితీయ స్థానంలో ఉంది. సెరికల్చర్ డివిజన్‌లో 28వేల ఎకరాల్లో మల్బరీ సాగవుతోంది. పట్టురైతులు 13వేలమందిదాకా ఉన్నారు. ఇక పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంది. ఇక్కడ 1.20లక్షల ఆవులు, రోజుకు 30వేల లీటర్ల పాలు, 8 పాల డెయిరీలు ఉండడంతో దీన్ని మిల్క్ సిటీగా పిలుస్తారు. పుంగనూరు పొట్టిరకం పశువులు కేటిల్‌ఫామ్ వద్ద పెంచుతున్నారు. ఇక్కడే పాడి ఆవులు, గొర్రెల పరిశోధన కేంద్రం ఉంది. పట్టణ వాసుల దాహార్తిని తీర్చడానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రూ.55కోట్లతో వైఎస్ఆర్ జలాశయాన్ని ఇక్కడ నిర్మించారు. పట్టణంలోని బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరంలో స్విట్జర్లాండ్‌కు చెందిన వారు స్థాపించిన ఇమ్మాన్స్ స్విస్ లెప్రసీ వైద్యశాల కుష్టువ్యాధి నివారణకు ఎంతగానో కృషి చేస్తోంది. నియోజకవర్గంలోనే అతిపెద్ద మదరసా నాగమంగళం వద్ద ఉంది. ఇక్కడ దేశంలోని పలు రాష్ట్రాల విద్యార్థులు చదువుతున్నారు. అలాగే పట్టణ సమీపంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల రాష్ట్రంలోనే పేరొందింది. ఇక ఏటా మేలో గంగమ్మ జాతర ఘనంగా నిర్వహిస్తారు. స్థానికులే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఇక్కడికి వస్తారు. కీలపట్లలోని కోనేటిరాయుని ఆలయం చాలా ప్రశస్తమైంది. పట్టణంలోని సీఎస్ఐ చర్చి బ్రిటీషర్ల హయాంలో కట్టారు. ఇక్కడి కౌండిన్య అడవిలో ఎలిఫెంట్ శాంక్చురీ ఉంది. ఇక్కడి ప్రత్యేక వంట వబ్బట్లు(పోలీలు), పితికిపప్పు చారు.



పలమనేరులోని వందపడకల ఆస్పత్రి

డిగ్రీ ఫలితాల్లో కుప్పం విద్యార్థుల ప్రతిభ

కుప్పం రూరల్: ఎస్వీ యూనివర్సిటీ మంగళవారం విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కరస్పాండెంట్ శాంతానాగరాజు చెప్పారు. బీకాం (సీఏ)లో కల్పనశ్రీ 946 పాయింట్లు, యశోద 937, బీఎస్సీ (ఎంపీజీ)లో కావ్య 917, రాజేశ్వరి 867, బీఎస్సీ (ఎంఎస్‌జీ)లో రూప 845, బీఎస్సీ (బీజడ్‌సీ)లో దీప 910, బీబీఏలో లావణ్య 840, లిఖిత 827 పాయింట్లు సాధించినట్లు వివరించారు. కార్పొరేషన్ అకౌంటింగ్‌లో 5 మంది విద్యార్థులు పదికి పది పాయింట్లు సాధించినట్లు చెప్పారు.

క్లుప్తంగా

నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

రొంపిచెర్ల: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రొంపిచెర్ల మండలంలో బుధవారం పర్యటిస్తున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్ మంగళవారం తెలిపారు. ఉదయం 11గంటలకు దద్దాలవారిపల్లె, 11.30 గంటలకు కొండారెడ్డిగారిపల్లె, 12 గంటలకు బండకిందపల్లెల్లో పర్యటిస్తారని తెలిపారు. మంత్రి పర్యటనను ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు



సదుంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి స్వర్ణలతమ్మ

సదుం: ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సతీమణి పెద్దిరెడ్డి స్వర్ణలతమ్మ తెలిపారు. మండలంలోని చింతలవారిపల్లె, ఊటుపల్లె, అమ్మగారిపల్లె, గొంగివారిపల్లె, తిమ్మానాయనపల్లె పంచాయతీల పరిధిలో నిర్వహించిన ప్రచార సమావేశాల్లో మంగళవారం ఆమె పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నవరత్న పథకాలతో ప్రతి పేదవాని అభ్యున్నతికి కృషిచేసిందని ఆమె చెప్పారు. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చొరవతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. మళ్లీ వీరిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. పార్టీ మండల ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌లు రెడ్డెమ్మ, శ్రీనివాసులరెడ్డి, వరలక్ష్మి, నర్మద, మురళీరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు స్వరూప, విజయకుమారి, మంగమ్మ, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ రమేష్‌రెడ్డి, నేతలు హేమసుందర్‌రెడ్డి, సీతాపతి, నారాయణరెడ్డి, వాసు, గౌరీరెడ్డి, శివారెడ్డి, సేతురెడ్డి, పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

సదుం: మండల కేంద్రంలోని వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయ అభివృద్ధికి పీలేరుకు చెందిన రిటైర్డ్ ఏఎస్‌ఐ రమేష్‌బాబు మంగళవారం రూ.10,116 నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా అయనతో పాటు కుటుంబసభ్యులకు దర్శన ఏర్పాట్లు చేసి, ఆలయంలో పూజలు చేశారు. గతంలో సదుంలో ఏఎస్‌ఐగా రమేష్‌బాబు విధులు నిర్వర్తించారు.

సదుంలో మోస్తరు వర్షం

సదుం: మండలంలో సోమవారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. ఈదురుగాలులు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షం పడింది. కొన్ని రోజులుగా తీవ్ర ఉక్కపోతకు గురవుతున్న మండల వాసులకు వర్షం ఊరటనిచ్చింది. కాగా గాలులకు పలువురు రైతులకు చెందిన తోటల్లో మామిడి కాయలు నేలరాలాయి. ఈసారి మామిడి కాపు అసలే అంతంత మాత్రంగానే ఉంది. కాపు కాసిన కొద్దిపాటి కాయలు గాలికి నేల రాలడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్

పూతలపట్టు: సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు మంగళవారం పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. మంగళవారం 107 మంది తువినియోగించుకున్నట్లు ఆర్వో చిన్నయ్య తెలిపారు. 30 మంది హోం ఓటింగ్ వినియోగించుకున్నట్లు తెలిపారు.



హాజరైన ఆర్యవైశ్య సంఘ సభ్యులు



ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అత్యధిక మెజారిటీ సాధించాలి

- రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలి
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపు

పుంగనూరు: ప్రతిఒక్కరూ ఐకమత్యంతో కలిసి పని చేస్తే అత్యధిక మెజారిటీ ఓట్లు సాధించగలమని, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసేలా ఓటర్లను చైతన్య పరచాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గంలోని సోమల మండలం కందూరులో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. అలాగే నెల్లిమంద, తెట్టుపల్లి, కమ్మపల్లె, నవాబ్‌పేట ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఆర్యవైశ్యలకు అన్నివిధాలుగా అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ఇచ్చిన 4 శాతం మైనారిటీ రిజర్వేషన్లను ఉమ్మడి పార్టీలు ఎత్తి వేస్తున్నాయన్నారు. బీజేపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి అని తనే చెప్పుకుంటూ రాష్ట్ర విభజనలో మనకు ద్రోహం చేశాడని ఆరోపించారు. కేంద్రంలో మోదీని చూసి ఇక్కడ ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. కిరణ్‌కు వేసే ప్రతి ఓటు వృథానేనని, అతనికి డిపాజిట్లు కూడా రావని తెలిపారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై తప్పుడు కేసులు బనాయించిన కిరణ్‌ను ప్రజలు క్షమించరాదన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రెండవ సారి సీఎంగా ఎన్నికయ్యేలా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, నాగేశ్వరరావు, మోహన్, సర్పంచ్‌లు మసూద్‌బాషా, చంద్రకళ, నేతలు సురేష్‌కుమార్, బాషా, గాలిసురేష్, చంద్రశేఖర్, వెంకటేష్, భాస్కర్‌నాయుడు, సౌజన్య, కిరణ్ పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీ రెడ్డెప్ప

తవణంపల్లె: జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాగుతుందని చిత్తూరు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప తెలిపారు. మంగళవారం దిగువతడకర, మిట్టపల్లెలో ప్రచారం నిర్వహించారు. దిగువతడకరలో రెడ్డెప్పకు, ఎన్‌ఆర్‌ఐలకు, నేతలకు మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా సునీల్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీటీసీ భారతి, మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, ఎంపీపీ ప్రతాప్‌సుందర్‌రాయల్‌రెడ్డి, మధుకుమార్, మురుగన్, సర్పంచులు గాంధీబాబు, గుణవతి, లలితకుమారి, ఎంపీటీసీ ఇంద్రాణి, సర్పంచ్ గుణవతి, మధుకుమార్, మురుగన్, చిట్టిబాబు, అనంతకుమార్, మునీంద్ర పాల్గొన్నారు.

టీడీపీ బూటకపు హామీలు నమ్మకండి



మహిళలతో మాట్లాడుతున్న డాక్టర్ సునీల్‌కుమార్

- 14 ఏళ్ల పాలనలో బాబు చేసింది శూన్యం
- సూపర్ సిక్స్ ఓ బూటకం
- పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

పూతలపట్టు: ఎన్నికల ప్రచారంలో టీడీపీ నేతలు చెప్పే బూటకపు హామీలను నమ్మొద్దని పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఓటర్లకు సూచించారు. మంగళవారం మండలంలోని వావిల్‌తోట, తలపులపల్లి, పాటూరు, ఎర్రచెరువుపల్లి, తేనేపల్లి పంచాయతీ పరిధిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా అభ్యర్థిగా తనను, చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు రాజకీయం జీవితం అంతా కుట్రలు, కుతంత్రాలమయమని తెలిపారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన బాబుకే భరోసా లేదని, ఇంకా ప్రజలకు ఎక్కడ భరోసా కల్పిస్తారన్నారు. తెలుగు తమ్ముళ్లు ప్రచారంలో చూపించే సూపర్ సిక్స్ కరపత్రాలు బజ్జీలు తినడానికి పనికొస్తాయని ఎద్దేవా చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలన సాగించారన్నారు. దేశంలోనే ఎక్కువ మొత్తంలో పింఛన్ నగదును అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ సురేష్, ఆపార్టీ పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి, పార్టీ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, నేతలు జగదీశ్వర్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, సింగల్‌విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మండల బీసీ సంఘ అధ్యక్షుడు చంద్ర, నేతలు అమర్నాథరెడ్డి, మణి, షణ్ముగం, నాగరాజ, రామూర్తి, పార్టీ యువత అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు భరత్, కో–ఆప్షన్ మెంబర్ ఖాదర్, బాబురెడ్డి పాల్గొన్నారు.

నేడు సునీల్ ప్రచారం

ఐరాల: మండలంలోని పొలకల పంచాయతీలో బుధవారం పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

రొంపిచెర్లలో వడగండ్ల వాన

రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలంలో సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి 90 శాతం మామిడి, వరి, టమాట పంటలు దెబ్బతిన్నాయి. మండలంలోని పెద్దగొట్టిగల్లు, బొమ్మయ్యగారిపల్లె, రొంపిచెర్ల గ్రామ పంచాయతీలలో భారీ నష్టం వాటిల్లింది. గాలీవానకు 4 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 10 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. నోటి కాడికి వచ్చిన మామిడి, వరి పంటలు పూర్తిగా నేలమట్టం కావడంతో రైతులు బోరున విలపిస్తున్నారు. టమాట పంటకూడా దెబ్బతింది. మామిడి మండీలు తీయకపోవడంతో అదునుకు వచ్చిన మామిడి పంట పూర్తిగా కళ్ల ముందే గాలీవాన, వడగండ్లు పడడంతో నేలరాలాయి. మేకలవారిపల్లెలో 6 ఎకరాల వరి పంట దెబ్బతింది. వడగండ్లు పడడంతో వరి గింజలు పూర్తిగా రాలిపోయాయని రైతు జనార్దన్‌రెడ్డి తెలిపారు. మూడు ఎకరాల పొలంలో 90 బస్తాల వడ్లు రాలిపోయాయన్నారు. ఈ ప్రమాదంలో రూ.1.80 లక్షల మేరకు నష్టం వాటిల్లిందని వాపోయారు. నేల రాలిన మామిడి కాయలు టన్ను రూ.3 వేలు కూడా పోవడం లేదన్నారు. మామిడి తోటల్లో రైతులు మామిడి కాయలు అలాగే వదిలేశారు. ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్‌స్తంభాలు మార్పుచేసి గ్రామాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మామిడి, వరి, టమాట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



పాతకురవపల్లె సమీపంలో నేల రాలిన మామిడి కాయలు



సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కడదాం





వేపమాకులపల్లెలో వెంకటరెడ్డియాదవ్ ప్రచారం, మోదుగులపల్లెలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, నాగరాజరెడ్డి

పుంగనూరు: రాబోవు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కడదామని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకట మిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వేపమాకులపల్లె, గడదేశి, ఊటూరుతాండ గ్రామాల్లో పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, మోదుగులపల్లె, ఎంసీ.పల్లి గ్రామాల్లో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజరెడ్డి ప్రచారం చేశారు. పీఆర్ఆర్ వారియర్స్ డాక్టర్లు శివ, శరణ్, రిటైర్డ్ ఉద్యోగులు సీడీ కృష్ణప్ప, శ్రీనివాసులు, నాన బాలగణేష్, తూర్పుమొగశాలలో ప్రభు, రమణ, కౌన్సిలర్ సుప్రియ, రహమత్ నగర్‌లో కౌన్సిలర్ సాజిదాబేగం ప్రచారం చేశారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): పోశంవారిపల్లె, వీసీ వడ్డెపల్లి, దిన్నెపాటి దళిత వాడల్లో వైఎస్సార్‌సీపీ నేతలు పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మురళీధర్, విరూపాక్షి జయచంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్, జయచంద్రారెడ్డి, క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రుక్మిణమ్మ, రెడ్డిప్రకాష్, మిద్దింటి శంకర్‌నారాయణ, అండే రాజన్న, వీరశైవజంగమ సంఘ జిల్లా అధ్యక్షుడు నాగరాజ, సర్పంచ్ వరుణ్‌భరత్, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కల్యాణ్ భరత్, చందు, బోయకొండ మెంబర్ పవన్, ఉప సర్పంచ్ అల్తాఫ్, నేతలు మంజునాథ్, ఆఫ్తాబ్ పాల్గొన్నారు.





పులిచెర్ల(కల్లూరు): పోశంవారిపల్లెలో నేతల ప్రచారం, చౌడేపల్లెలో..

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

బంగారుపాళెం: వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గోవర్ధనగిరి, గుర్రంకొండవాండ్ల ఊరు, ఊటువంక, ఇందిరమ్మ కాలనీలో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, సర్పంచ్ ఉమాదేవి, ఎంపీటీసీ ఉష, జెడ్పీటీసీ సోమశేఖర్, ఉపసర్పంచ్ కామరాజు, కృష్ణమూర్తి, పరదేశి పాల్గొన్నారు. తిమ్మోజుపల్లెలో జిల్లా పార్టీ కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్ రేఖ, ఉపసర్పంచ్ భగత్ రెడ్డి, బాలాజి ప్రచారం చేశారు.

పూతలపట్టులో..

పూతలపట్టు: పోలవరంలో సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణమ్మ, సర్పంచులు నిర్మలమ్మ, ప్రవీణ్, నిరంజన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఉదయభాస్కర్‌రెడ్డి, రామలింగారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, గిరిధర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



బంగారుపాళెం: ఊటువంకలో నేతల ప్రచారం,



పూతలపట్టు: పోలవరంలో నేతల ప్రచారం

